


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబర్ 30, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




# రేవంత్ భరోసా!

సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు..

ఎకరానికి 7,500 చొప్పున పెట్టుబడిసాయం

### నేడు పాలమూరులో ప్రకటించనున్న సీఎం రేవంత్
### రైతు సదస్సు ముగింపు సభకు ముఖ్యమంత్రి హాజరు
### పలు కీలక పథకాలపై ప్రకటన చేసే అవకాశం
### రూ.2 లక్షల వరకు రుణమాఫీ చెక్కుల పంపిణీ
### ఏడాదిలో వ్యవసాయ ప్రగతిని వివరించనున్న సీఎం

హైదరాబాద్, నవంబరు 29 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సు కీలక ప్రకటనలకు వేదిక కానుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ సందర్భంగా రైతు భరోసా పథకం అమలుకు సంబంధించి ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రెండో పంటకాలం నుంచి ఎకరానికి రూ.7,500 చొప్పున పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకాన్ని సంక్రాంతి పండుగ నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. దీనిపై మహబూబ్‌నగర్ రైతు సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేసే అవకాశాలున్నాయి. గతంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున ఉన్న పెట్టుబడి సాయాన్ని రూ.7500కు పెంచి రైతు భరోసా పేరిట అందజేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఈ పథకాన్ని ప్రారంభించకపోవడంతో.. పెట్టుబడి సాయం పెంపు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలమూరు రైతు సదస్సులో ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశముందని భావిస్తున్నారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక, అసెంబ్లీలో చర్చించిన తర్వాత మార్గదర్శకాలు ఖరారు చేసి.. రైతుభరోసా ప్రారంభిస్తామని ప్రకటించే అవకాశం ఉంది. దీంతోపాటు రైతు రుణమాఫీ కింద 2 లక్షల వరకు బకాయిలున్న రైతులకు రుణ విముక్తి కలిగించి చెక్కులను పంపిణీ చేయనున్నారు.

### రూ.2 లక్షల రుణమాఫీ చెక్కుల పంపిణీ..

రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు మూడు విడతలుగా రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. తొలుత రూ.లక్ష వరకు, రెండో విడతలో రూ.1.50 లక్షల వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకు రుణాలున్న రైతులకు మాఫీ చేసింది. అయితే ఈ కేటగిరీల్లో కొందరు రైతులు పలు కారణాల వల్ల రుణమాఫీ కాకుండా మిగిలిపోయారు. తెల్ల రేషన్‌కార్డులు లేనివారు, కుటుంబ నిర్ధారణ కానివారు, ఆధార్ కార్డులో తప్పులు ఉన్నవాళ్లు, బ్యాంకు ఖాతాల్లో పొరపాట్లున్న రైతులు, పేర్లలో తప్పులు దొర్లినవారు.. ఇలా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.50 లక్షల మందికి

(మిగతా 2వ పేజీలో)




# గుజరాత్ గులాములు ఓ పక్క.. ఢిల్లీ కీలుబొమ్మలు మరో పక్క

### వీళ్లతో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి పొంచి ఉన్న ప్రమాదం
### సమైక్యాంధ్ర సంచులు మోసిన తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి
### సోనియా లేకుంటే.. తెలంగాణ అడుకుతినేదని సీఎం అంటుండు
### ఉద్యమాన్ని అవమానిస్తున్నడు.. అదానీ తొక్కుకుంట వస్తున్నడు
### భాస్వరమై మండాలె.. ఈ తరంలోనూ ఉద్యమ స్ఫూర్తి నింపాలె
### తెలంగాణ గొంతు బీఆర్ఎస్ ఒక్కటే.. లగచర్ల విజయం ప్రజలదే
### తెలంగాణ దీక్షా దివస్ బహిరంగ సభలో మాజీ మంత్రి కేటీఆర్

# ఒకే ఎఫ్ఐఆర్‌పై విచారణ చేపట్టండి

### నరేందర్‌రెడ్డిపై కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం
### తహసీల్దార్, డీఎస్పీ ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు కొట్టివేత
### కుట్ర అన్న ఆరోపణే తప్పు.. ఎఫ్ఐఆర్‌లలో అతని పేరు లేదు




హైదరాబాద్: లగచర్ల ఘటనకు సంబంధించి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై ఒకే ఎఫ్ఐఆర్(153/2024)తో దర్యాప్తు జరపాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అయితే ఫిర్యాదు చేసిన దుద్యాల తహసీల్దార్ కర్ర కిషన్, వికారాబాద్ డీఎస్పీ బి.జానయ్యల స్టేట్‌మెంట్ రికార్డు చేయొచ్చని దర్యాప్తు అధికారికి స్వేచ్ఛనిచ్చింది. ఒకవేళ ఇప్పటికే రికార్డు చేస్తే వాటిని కూడా 153 ఎఫ్ఐఆర్ కింద తీసుకున్నట్టే పరిగణించాలని స్పష్టం చేసింది. నరేందర్‌రెడ్డి పిటిషన్‌ను అనుమతించింది. ఈ నెల 11న లగచర్లలో కలెక్టర్ సహా పలువురు అధికారులపై జరిగిన దాడి వెనుక నరేందర్‌రెడ్డి ఉన్నారని

(మిగతా 2వ పేజీలో)

# పార్టీ బలోపేతం కోసం కఠిన నిర్ణయాలు

### ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు
### ప్రత్యర్థులకు మించిన వ్యూహ రచన చేయాలి
### సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు





### స్మగ్లింగ్‌కు అడ్డాగా

# కాకినాడ పోర్టు

### అధికారుల నిర్లక్ష్యంతో దేశ భద్రతకు తీవ్ర ముప్పు
### అత్యంత ప్రమాదకర పోర్టుగా కేంద్రానికి లేఖ రాస్తా
### రేషన్ బియ్యం మాఫియా నెట్‌వర్క్‌ను కట్టడి చేస్తా
### తనిఖీలకు వస్తానంటే 2 నెలలుగా అడ్డుకుంటున్నారు
### సముద్రంలో ఓడపైకి వెళ్లడం కుదరదని అబద్ధాలు
### డిప్యూటీ సీఎంగా నాకే అధికారులు సహకరించలేదు
### కాకినాడ పోర్టులో మీడియాతో పవన్ కల్యాణ్

కాకినాడ, నవంబరు 29 : కాకినాడ పోర్టు రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిపోయిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. ఇంత భారీగా బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తీరప్రాంత జిల్లాల్లో ఏ మాత్రం భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇది దేశ భద్రతకే తీవ్ర ముప్పుగా పరిగణిస్తుందన్నారు. పోర్టు నుంచి యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు

(మిగతా 2వ పేజీలో)

# రామప్ప, సోమశిల అభివృద్ధికి రూ.141.84 కోట్లు

'సాస్కి' పథకం కింద కేంద్రం నిధులు

దేశ వ్యాప్తంగా 40 ప్రాజెక్టులకు నిధులు

తెలంగాణ పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తున్నాం : కిషన్ రెడ్డి



హైదరాబాద్ , నవంబరు 29 : రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప, సోమశిల పర్యాటక సర్క్యూట్ ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం రూ.141.84 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్, యూనియన్ టెరిటోరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) పథకం కింద ఈ నిధులను మంజూరు చేసినట్టు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు దేశ వ్యాప్తంగా 40 ప్రాజెక్టులను ఎంపిక చేసిన కేంద్రం సాస్కి కింద రూ.3,295.76 కోట్ల నిధులను మంజూరు చేసింది. 50 ఏళ్ల కాల వ్యవధితో వడ్డీరహిత రుణం రూపంలో కేంద్రం ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేస్తుంది. ఇందులో భాగంగా రామప్ప రీజియన్ సస్టెయినబుల్ టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు రూ.73.74 కోట్లు, సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు రూ.68.10 కోట్లు కలిపి రూ.141.84 కోట్లను కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గండికోటకు రూ.77.91 కోట్లు, అఖండ గోదావరి, రాజమహేంద్రవరం ప్రాజెక్టుకు రూ.94.44 కోట్లు కేటాయించింది. కాగా, సద్వేశ్ దర్శన్, ప్రసాద్, స్వదేశ్ దర్శన్ 2.0 తదితర పథకాల కింద రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేసిందని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 9 నెలల క్రితం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చేసిన విజ్ఞప్తి. నేడు ఫలిస్తుంది!

**బిఆర్ఎస్ నేత డా, ర్యాకల శ్రీనివాస్ విజ్ఞప్తులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల కార్యచరణ**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలంలోని పలు సమస్యలపై ప్రతినిత్యం ఆలోచిస్తూ. గత ప్రభుత్వంలో ముందుండి నడిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి కూడా స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య కు భువనగిరి మండలంలోని పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తూ. అభివృద్ధి కోరుకునే నాయకుడిగా, సామాజికవేత్తగా, ప్రతినిత్యం మండల సమస్యలపై 9 నెలల క్రితం కూడా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ చెరువు నుండి వడపర్తి తత్వలోకి గోదావరి జిల్లాలు వచ్చేలా చూడాలని, 9 నెలల క్రితమే బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్యకు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. నాటి విజ్ఞప్తి ఫలితం నేడు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి వడపర్తి తత్వాలోకి గోదావరి జిల్లాల పై పర్యటన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ కృషి అని తెలుపుతున్నారు తుర్కపల్లి మండల ప్రజలు వడపర్తి తత్వలోకి గోదావరి జిల్లాలో వస్తే తాజ్ పూర్, అనంతరం, హనుమాపురం, చెరువు



వులు నింపుటకు కాల్వ ఉపయోగపడుతుందని ప్రజలు తెలుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలుమార్లు. బస్వాపురం ప్రధాన కాలువ నుండి వచ్చే నీటి ద్వారా ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి, ముస్త్యాలపల్లి, చీమల కొండూరు చెరువులు నిప్పుటకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు వారి విజ్ఞప్తి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని జిల్లా నాయకులు పలువురు తెలుపుతున్నారు


ప్రభుత్వ విప్ అయిలయ్యకు వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాస్

వడపర్తి కత్వలోకి గోదావరి జలాలు వచ్చేలా చూడండి

- ప్రభుత్వ విప్ అయిలయ్యకు బీఆర్ఎస్ నాయకుడి వినతి





## దేవరకొండలో

# మీ సేవతో కుమ్మక్కైన ప్రభుత్వ అధికారులు




దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో మీసేవ నిర్వాహకుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. సంబంధిత కార్యాలయాల్లో కిందిస్థాయి ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు కమిషన్ల కోసం కక్కుర్తి పడి అమాయకుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న మీసేవ నిర్వాహకులు,అధికారులు. సులభంగా వేగంగా అనే నినాదంతో ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరక్షరాశుల అమాయకత్వాన్ని వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని మామూళ్ల దందాలకు తెర లేపారు. ప్రధానంగా ప్రతి సామాన్య మానవుడికి అవసరం ఉన్న సర్టిఫికెట్లు జనన మరణ కులం ఆదాయం నివాసం భూములకు సంబంధించిన ముటేషన్లు పాసు పుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు ఇలా ప్రతిదానికోసం మీసేవ కేంద్రాల గడప తొక్కాల్సిందే. మీసేవ కేంద్రంలో దాదాపుగా 500 రకాల సేవలు ఉన్నప్పటికీ వాటిలో ప్రధానంగా జనన మరణ కులం ఆదాయం వంటి సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాల వద్దకు వచ్చే వారి సంఖ్య ఎక్కువ. ప్రధానంగా తప్పనిసరిగా జనన మరణ కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం ప్రజలు మీసేవ కేంద్రాలకు వెళ్లి వారి పనిని వారు మధ్యవర్తి లేకుండా వారి యొక్క పనిని పూర్తి చేసుకునే అవకాశం ఏకోసానా లేదు. కుటుంబంలో వ్యక్తికి జనన ధ్రువీకరణ పత్రం అవసరం ఉండి అప్లికేషన్ చేసుకోవాలనుకునే వ్యక్తి దేవరకొండ పట్టణంలో సుమారుగా 4,5 మీ సేవలు ఉండగా వాటికి భిన్నంగా ప్రభుత్వ కార్యాలయాలకు అనుసంధానంగా ఉన్న మీ సేవకే ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. కానీ మిగతా మీ సేవలలో జనన ధ్రువీకరణ పత్రాల అప్లికేషన్ కూడా తెలియకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. జనన ధ్రువీకరణ కోసం సంబంధిత కార్యాలయాల మీసేవ కేంద్రాన్ని ఆశ్రయించినప్పటికీ తమ వద్ద ఈ అప్లికేషన్ చేయరాదని వాటికి సపరేట్గా ఒక మీసేవ పని చేస్తుందని ఆ మీసేవ నిర్వాహకులు తెలపడం గమనార్హం. ఇలా ప్రతి చోట ప్రతి నోట సంబంధిత కార్యాలయాల మీ సేవకు ప్రాముఖ్యత ఇవ్వడంతో ఇదే అదునుగా కార్యాలయ సంబంధిత అధికారులతో మీసేవ నిర్వాహకులు కుమ్మక్కై ఒక జనన ధ్రువీకరణ పత్రం కోసం సుమారుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 100 నుండి 500 రూపాయల ఖర్చు అవుతుంది. కానీ వాటికి భిన్నంగా ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకొని సంబంధిత కార్యాలయా మీసేవ నిర్వాహకులు అధికారులతో కుమ్మక్కై జనన ధ్రువీకరణ పత్రం కోసం సుమారుగా 2500 నుండి 3500 వరకు డబ్బును వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన వాటిల్లో ఒక్కొక్క అప్లికేషన్ గాను సంబంధిత అధికారులకు అందాల్సిన ముడుపులను అందజేస్తూ ధ్రువీకరణ పత్రం అవసరమైన వ్యక్తికి దాదాపుగా నెల రోజుల గడువును ఇస్తున్నారు. ఇలా రోజువారీగా మీసేవ నిర్వాహకులతో పాటు సంబంధిత కార్యాలయాల చుట్టూ జనన ధ్రువీకరణ మరణ ధ్రువీకరణ పాసుపుస్తకాల మోటేషన్లు రికార్డుల పత్రాల విషయంలో మధ్యవర్తులు అమాయకుల ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటూ వెయ్యి రూపాయలకు తగ్గకుండా అధికారులకు లంచాలు తినిపించి అమాయకుల ప్రజల నుండి వారి అవసరాన్ని సొమ్ము చేసుకుంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ అధికారులను ధనంతో కొనేస్తున్నారు.

జనన ధ్రువీకరణ పత్రం కోసం దేవరకొండ పట్టణంలో ఏ మీ సేవలో ఈ ధ్రువీకరణ అప్లికేషన్ తెలియక పోవడానికి ముఖ్య కారణం సంబంధిత కార్యాలయ మీసేవ కారణం. కనీసం అప్లికేషన్ కూడా తెలియని దీన స్థితిలో మిగతా మీసేవ నిర్వాహకులు ఉండడం ఒకవేళ ధ్రువీకరణ పత్రం కోసం ఎవ్వరికీ ఎటువంటి లంచాలు ఇవ్వకుండా మధ్యవర్తే లేకుండా అప్లికేషన్ చేసుకున్న వ్యక్తి ధ్రువీకరణ పత్రం పొందాలంటే మానసికంగా కృంగిపోయి కాళ్ల చెప్పులు అరగాల్సిన పరిస్థితి వస్తుంది. కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు వారికి విలువైన సలహాలు సూచనలు ఇవ్వకుండా హామీ సేవకి వెళ్ళండి అంతా వాళ్లే చూసుకుంటారు అని ఉచిత సలహాలు మాత్రం ఇస్తూ ఉన్నారు. ఆ మీ సేవకి వెళ్లి దండాలు దస్కాలు పెట్టి బతిమిలాడి వారి అనుకున్నంత నగదును వెంటనే ఇస్తేనే వారు అనుకున్న పత్రం వీలైనంత త్వరగా ప్రభుత్వ సంబంధిత అధికారులు జారీ చేస్తారు. ముఖ్యంగా అత్యవసరమైన పత్రానికి మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ సంబంధిత అధికారులు ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులకు ప్రత్యేక నజరానాను అందజేయాల్సిందే. అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద అవసరానికి మించి ధనాన్ని వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులకు మీసేవ నిర్వాహకులు ఇచ్చే లంచాలకు కొమ్ముకాస్తున్న అధికారులను సంబంధిత ఉన్నతాధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారా లేక వారి కందాల్సిన ముడుపులు అందడంతో పట్టణంలోని ఆ ఒక్క మీసేవకే ఎందుకు అంత ప్రాముఖ్యత ఇస్తున్నారు సంబంధిత అధికారులకే ఎరుక..ఇది ఇలానే ఉంటే రాబోవు రోజులలో దేవరకొండ పట్టణంలో ఆ మీస్తేవ బహిర్గతంగా మధ్యవర్తులు ధ్రువీకరణ పత్రానికి ఒక రేటును ఫిక్స్ చేసి నిరుపేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న మీసేవ నిర్వాహకులను సంబంధిత అధికారులు వారి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక చూస్తూ ఉండిపోతారా అన్నది ప్రశ్నార్థకరం..

# నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

రైతులు తరలిరాను న్నారు. సుమారు లక్ష మంది వస్తారనే అంచనాతో బహిరంగసభకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

**రుణమాఫీ, రైతు భరోసాపై ఆశలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. అయితే సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాలేదు. ఈ మేరకు అధికారులు ఇప్పటికే సేకరించిన వివరాలతో జాబితా రూపొందించగా.. దీంతోపాటు రైతు భరోసా నిధుల విడుదలపై రైతు పండుగవేళ సీఎం శుభవార్త అందిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.2 లక్షలకు పైగా పంట రుణాలను మాఫీ చేస్తామని.. అయితే రూ.2 లక్షలు ప్రభుత్వమే చెల్లిస్తుందని.. మిగతా మొత్తాన్ని రైతులు భరించాలని ప్రజాప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పారు. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా రుణాల మాఫీపై రేవంత్‌రెడ్డి ప్రకటన చేయొచ్చనే ఆకాంక్ష అన్నదాతల్లో వ్యక్తమవుతోంది.

# ఒకే ఎఫ్ఐఆర్‌పై విచారణ చేపట్టండి

ఎఫ్ఐఆర్ 153 నమోదు చేసిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. ఆ తర్వాత తహసీల్దార్ ఫిర్యాదు మేరకు 154, డీఎస్పీ ఫిర్యాదు మేరకు 155 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వేర్వేరు వ్యక్తుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద 3 వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇది టీటీ ఆంటోని వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమంటూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి కె.లక్ష్మణ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. 'మూడు ఎఫ్ఐఆర్‌లలో పిటిషనర్ పేరు లేదు. అతనిపై వచ్చిన ఏకైక ఆరోపణ కుట్ర. మూడు ఘటనల్లోనూ భౌతికంగా ఉన్నాడని, దాడిలో పాల్గొన్నాడని అతనిపై ఎలాంటి ఆరోపణ లేదు. వాస్తవాలను పరిశీలిస్తే.. 3 నేరాల్లో పిటిషనర్‌ను ఇరికించడానికి ప్రతివాదులు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఒకే ఘటనలో బహుళ ఎఫ్ఐఆర్‌ల నమోదు అనుమతించబడదు. మూడింటిలో కారణాలు, నేరాలు, వాహనాలకు నష్ట, ఫిర్యాదుదారుల మధ్య సారూప్యత ఉంది. అందువల్ల, పిటిషనర్‌పై ఒకే ఘటనకు సంబంధించి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లోని 154, 155 ఎఫ్ఐఆర్‌లు అనుమతించలేం. రద్దు చేస్తున్నాం'అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

**లంచ్‌మోషన్ రూపంలో మరో పిటిషన్**

ఇదే కేసులో తనపై ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ నిందితుడు(ఏ%-%33) కావలి శేఖర్ పిటిషన్ దాఖలు చేశారు. సెక్షన్ 307 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తగదన్నారు. లంచ్‌మోషన్ రూపంలో దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిటిషనర్ నేరుగా దాడిలో పాల్గొన్న ఫొటోలను పీపీ పల్లె నాగేశ్వర్‌రావు న్యాయమూర్తికి అందజేశారు. దీంతో పిటిషనర్ అభ్యర్థనను న్యాయమూర్తి తిరస్కరించారు.

# పార్టీ బలోపేతం కోసం కఠిన నిర్ణయాలు

**ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు**

**ప్రత్యర్థులకు మించిన వ్యూహ రచన చేయాలి**

**సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఇందుకోసం ముందుగా పార్టీ నేతలు ఐకమత్యంతో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ఒకరినొకరు బహిరంగంగా విమర్శించుకోవడం మానాలని హితవు పలికారు. అదేవిధంగా, ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియను అనుమానించాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని ఖర్గే నొక్కి చెప్పారు. అత్యున్నత నిర్ణాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం శుక్రవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైఫల్యంపై ఈ సమావేశంలో ప్రధానంగా నేతలు చర్చించారు. ఈ భేటీలో ఖర్గే ప్రసంగించారు.

**నేతల మధ్య కలహాలతోనే పార్టీకి చేటు**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై ఖర్గే మండిపడ్డారు. నేతల్లో ఐకమత్యం లేకపోవడం, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పెడపోకడలు పార్టీకి చేటు తెస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఒక్కతాటిపై నిలబడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఉంటే రాజకీయ ప్రత్యర్థులను ఎలా ఓడించగలం?అని ప్రశ్నించారు. 'ఎన్నికల ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకుని, లోపాలను సరి చేసుకోవాలి. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, సరైన వ్యూహంతో ముందుకు సాగాలి ఎట్టి పరిస్థితుల్లోనూ ఐకమత్యం, క్రమశిక్షణ కలిగి ఉండటం ఎంతో ముఖ్యమైంది. పార్టీ గెలుపును తమ గెలుపుగా, ఓటమిని సొంత ఓటమిగా ప్రతి ఒక్కరూ భావించాల్సిన అవసరం ఉంది. పార్టీ బలమే మన బలం'అని ఖర్గే చెప్పారు. అదే సమయంలో ఇటీవలి ఎన్నికల ఫలితాలను చూసి నిరుత్సాహ పడరాదని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. 'అట్టడుగు స్థాయి నుంచి ఏఐసీసీ స్థాయి వరకు సమూలంగా మార్పులు చేస్తూ పార్టీని బలోపేతం చేయాలి. ఈ ప్రక్రియలో ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

**అవి ఊహించని ఫలితాలు**

లోక్‌సభ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలు పార్టీని ఒక్కసారిగా కుదిపేశాయని ఖర్గే అన్నారు. 'మహా వికాస్ అఘాడీ సాధించిన ఫలితాలు రాజకీయ పండితులు సైతం ఊహించనివి. ఇలాంటి ఫలితాలు ఏ అంచనాలకూ అందనివి. నాలుగు రాష్ట్రాల్లో పోటీ చేసిన ఇండియా కూటమి పార్టీలు రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ, మనం సాధించిన ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవు. మన పార్టీ భవిష్యత్తుకు ఇదో సవాల్. ఈ ఫలితాలు మనకో గుణపాఠం. వీటిని బట్టి సంస్థాగతంగా మనకున్న బలహీనతలను, లోపాలను సరిచేసుకోవాలి. ఎన్నికల సమయంలో పరిస్థితులన్నీ మనకు అనుకూలంగానే ఉన్నట్లు కనిపించినా ఆ మేరకు విజయం సాధించలేకపోయాం. అనుకూల వాతావరణాన్ని అనుకూల ఫలితాలను సాధించేలా మనం మార్చుకోలేకపోయాం. దీనిపై ఆత్మ విమర్శ చేసుకోవాలి'అని ఖర్గే తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంకా గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జై రామ్ రమేశ్ పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై ఉద్యమం**

యావత్తూ ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయత దారుణంగా దెబ్బతిందని సీడబ్ల్యూసీ పేర్కొంది. ఈ అంశంపై త్వరలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించింది. 'సమాజంలోని అన్ని వర్గాల్లో నిరాశ, నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రజల ఆందోళనలకు కాంగ్రెస్ జాతీయ స్థాయి ఉద్యమ రూపం తీసుకువస్తుంది'అని ఆ తీర్మానం తెలిపింది. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరపాలనే రాజ్యాంగ నిర్దేశం అమలు ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో ప్రశ్నార్థకంగా మారిపోయిందని తీర్మానం పేర్కొంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు జరిగిన సీడబ్ల్యూసీ భేటీ దేశంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించి, తీర్మానం ఆమోదించిందని జైరాం రమేశ్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ మీడియాకు చెప్పారు.



## పోస్టర్ ఆవిష్కరణ.

వార్త మిర్రర్ మేడిపల్లి నవంబర్ 29:

డిసెంబర్ 1 న హైదరాబాద్ లో పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల, మాల ఉపకులాల ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ ను భీమారం మండలం గోవిందరం గ్రామంలో అంబేద్కర్ సంఘ నాయకుడు నెల్లుట్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సంఘ పెద్దమనుషులు, సంఘ సభ్యుల సమక్షంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లుట్ల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉండే మాలలు, మాల ఉప కులాలు ఈ సభకు భారీగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సభ మాల, మాల ఉప కులల వారి భవిష్యత్తు కు సంబంధించిందని ఇంటికి ఒక్కరు చొప్పున అందరూ కదలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండో కులంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద మనుషులు దయ్యా గోపి, బిటుకు రవీందర్, బింగి లచ్చయ్య, గుర్రపు లచ్చయ్య, నెల్లుట్ల శ్రీను, ఏనుగుల శంకర్, రుద్రంగి రాజేశం, స్వామి, గోకలి గంగారాం, పోచయ్య, బండి రెడ్డి, తోగరి వెంకట నర్సయ్య, తలరీ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 29:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలోని ఉన్నత పాఠశాల యందు శుక్రవారం రోజున సఖి కేంద్రం జగిత్యాల వారిచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకులు స్వప్న, భాగ్య లు , షి టీం కానిస్టేబుళ్లు సౌజన్య రాజపూజితలు, ప్రధానోపాధ్యాయులు అందే రాజేంద్రప్రసాద్, కటుకం సురేందర్ లు,న్యాయవాది శ్రీ కటకం రాజేంద్రప్రసాద్ ,అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైసర్, ఉపాధ్యాయులు గంగాధర్, రవీందర్ ,సతీష్ , ఆసిఫ్ ,జ్యోతి, సుజాత, సాగర్ లు పాల్గొన్నారు.



## ఇటిక్యాల మోడల్ స్కూల్లో నేత్ర వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఆర్ బి ఎస్ కే మరియు జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో 600 మందికి కంటి వైద్య పరీక్ష నిర్వహించి, దృష్టిలోపం ఉన్న 25 విద్యార్థులను గుర్తించి వారికి త్వరలో జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తామని నేత్రాధికారి కే తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ కే రేవతి, ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా నేనుంటా

### - బిజెపి నేత..గుర్రాల రాంభూపాల్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి ఇద్దరు పిల్లలు తల్లీ ఒంటరివారైపోయారు. విషయం తెలుసుకున్న బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భవిష్యత్తులో రకాలుగా అండగా ఉంటానని పిల్లల చదువులకు సహకరిస్తానని భరోసా ఇస్తూ వారి కుటుంబానికి తగినంత ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో బండెల రామచంద్రారెడ్డి,పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి,వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు



## కేడీసీసీ బ్యాంకు భీమ చెక్ పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన కుంచాపు లక్ష్మి అనే ఖాతాదారురాలు ఇటీవల మృతి చెందగా శుక్రవారం కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మార్కండేయులు రెండు లక్షల బీమా చెక్కును మృతురాలి భర్త భూమయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్లో ఘనంగా దీక్ష దివాస్

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే, ఈ మేరకు ఇవాళ కడ్తాల్ మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ఫెయిల్ అయిన సర్కార్ ఏదైనా ఉందంటే అది రేవంత్ సర్కారే అని మండిపడ్డారు. ఇవాళ ఏ వర్గం ప్రజలను అడిగిన మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సాధనలో దీక్ష దివాస్ ఎంత ముఖ్య పాత్ర పోషించిందో నేడు రేవంత్ సర్కార్ ని గద్దె దించేందుకు దీక్ష దివాస్ అంతే ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ యాదయ్య హరిచంద్ నాయక్ సులోచన సాయిలు శ్వేతాబునాద్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ జంగయ్య లక్ష్మణాచారి నరసింహ కృష్ణ వెంకటేష్ వినోద్ మహేష్ శ్రీను అంజి జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ యాదయ్య మల్లేష్ పవన్ జంగయ్య రమేష్ సురేష్ శ్రీకాంత్ సాయి హంజాద్ కృష్ణయ్య పాండు రాజు గణేష్ లింగం పవన్ వెంకటయ్య మహేష్ రాజశేఖర్ సుమన్ జగన్ సక్రు గణేష్ మురళి భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన. అందెల శ్రీరాములు యాదవ్

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు, ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు -**

**-ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యావ్యవస్థ మాత్రం మారడం లేదు -**

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 29 మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి కందుకూరు మండల గురుకుల పాఠశాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, మరి కొందరు ఆత్మహత్యకు పాల్పడుతూ మరణిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 51 విద్యార్థులను పొట్టన పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకులాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్షించాలి, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలి, ప్రతి గురుకులాలలో మంచినీటి సరఫరా కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి, స్నానపు గదులు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా ఆదేశించాలి. జిల్లాలో ఉన్నటువంటి అన్ని గురుకుల పాఠశాలలకు జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉన్నటువంటి నాయకులతో కలిసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని శ్రీరాములు కోరారు. అనంతరం ప్రిన్సిపల్ తమ గురుకుల పాఠశాల యొక్క ఇబ్బందులను, పరిస్థితులను శ్రీరాములు కి



తెలియజేశారు ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ కి, మున్సిపల్ కమిషనర్ కి విన్నపించిన తమ సమస్యలు తీరడం లేదని ప్రిన్సిపల్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ , సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్ ముదిరాజ్, జిల్లా బీజేవైఎం నాయకులు ఇల్లందుల సాయి సంతోష్, యాతం వెంకటేష్, కీసర శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పవన్ కుమార్, ప్రవీణ్ గౌడ్, మల్లెల మహేందర్, శివప్రసాద్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం

**ఎర్రజెండా తోనే సమస్యలు పరిష్కారం**

**2న జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

మిర్యాలగూడ నవంబర్ 29:- (వార్త మిర్రర్)రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న అభివృద్ధి, హామీల అమలు ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కిలా పాలన ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయని ఆరోపించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటి కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ధరణిలో సమస్యలు పరిష్కారం కాలేదని ధ్వజమెత్తారు. అవగాహన లేని కారణంగా పాలన



గాడి తప్పుతుందని చెప్పారు. అందులో భాగంగానే ఇప్పటివరకు ఇంకా 6 మంత్రి పదవులను భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలోపే అన్ని సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలు అమలు పరచాలని కోరారు. వీటి అమలు కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 2న సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా మహాప్రదర్శన, బహిరంగసభ ఉంటుందని, 3, 4న బృందావన్ గార్డెన్స్ లో జిల్లా ప్రతినిధులు సమావేశం ఉంటుందని విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో ప్రజాసమస్యలపై చర్చించి బలమైన ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాగేశ్వర్నాయక్, రవినాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, వేణుధర్రెడ్డి పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరుకు తోటలు దగ్ధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల-రేగుంట వంతెన సమీపంలో గ్రామానికి చెందిన నేముల్ల స్వామి రెడ్డి, సంకూరి రాజారెడ్డి, సోమ నారాయణరెడ్డి ల చెరుకు తోటలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆరు ఎకరాల చెరుకు తోటలు కాలి పోయాయి.. మండలంలో అగ్నిమాపక కేంద్రం లేనందున జగిత్యాల నుండి వచ్చేసరికి భారీ ఆస్తి నష్టం సంభవించింది.. మండలంలో అగ్నిమాపక కేంద్రము ఉంటే సరైన టైంలో అందేదని నాయకులు సామల్లా వేణు, కొల్లూరి వేణు, సోమ అంజిరెడ్డి, పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు..



## పెండింగ్ లో ఉన్న రెండు సంవత్సరాల పదవ తరగతి స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలి

**ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29 జగిత్యాల జిల్లాలో పదవ తరగతి స్పాట్ లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, స్పాట్ సిబ్బందికి గత రెండు సంవత్సరాల రెమ్యునరేషన్ ఇప్పటి వరకు రాలేదని ఇట్టి పదవ తరగతి స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించుటకై శీఘ్రగతిన తగు చర్యలు గైకొని న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద సత్యనారాయణ, ఫక్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలపై పట్టింపేది..?

**- పరిశుభ్రత పై పట్టింపేది,పడకేసిన పారిశుధ్యం**

**- పేరుకు మాత్రమే ప్రత్యేక అధికారులు**

**- వీధులలో పారిశుద్ధ్య లోపం**

**- పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది**

**- పట్టించుకోని ప్రత్యేక అధికారులు**



కల్వకుర్తి నవంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- పల్లెల్లో ప్రత్యేకధికారుల పాలన పడకేసింది. ప్రత్యేక అధికారికి పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టూ చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లుగా అస్తవ్యస్తంగా మారిపోయింది. పారిశుధ్యం పై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. కల్వకుర్తి మండలం లో 24 గ్రామపంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు తుతూ మంత్రంగాననే ఉంది.దీంతో పంచాయతీలలో పర్యవేక్షణ కరువైంది.ప్రతి గ్రామానికి ఒకరిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించగా పంచాయితీ సెక్రటరీలు కొనసాగుతుండగా వారికి ఏమాత్రం సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. కల్వకుర్తి మండలం లోని 24 గ్రామ పంచాయతీలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ముఖ్యంగా పల్లెల్లో, తండాల్లో పరిశుభ్రత పనుల పట్ల ప్రత్యేక దృష్టిసాధించాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు ప్రత్యేకధికారులు అందుబాటులో ఉండాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులు సర్పంచులు ఖర్చుల నిమిత్తం వాడేసుకున్నారు. దీంతో ఇప్పుడు పంచాయతీ ఖాతాలో ఒక్క నిధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతుంది. గ్రామ పంచాయతీల్లో నిధులకు కటకట... గ్రామ పంచాయతీలల్లో నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాలో డబ్బులు లేక అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవుతున్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారి బ్యాంకు వాయిదా, గ్రామాలలో విద్యుత్ దీపాల.. బకాయిలు ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శులు అప్పులు చేసి ఎలాగోలా కార్మికుల జీతాలు సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కొక్క గ్రామపంచాయతీలో రూ “ 50 వేల నుంచి 1 లక్ష రూపాయల వరకు అప్పు చేసి చెల్లిస్తున్నారు. పంచాయితీల ప్రత్యేకధికారుల ఖర్చు విషయంలో ముఖం చాటేయడంతో భారమంతా పంచాయితీ కార్యదర్శులపైనే పడుతుంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్ళమని ప్రత్యేకధికారులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. పేరుకు మాత్రమే ప్రత్యేక అధికారులు పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన తర్వాత పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. వీరికి అప్పటికే వారి బాధ్యతలలో తీరిక లేకుండా ఉన్నారు.ఇలాంటి సందర్భాల్లో వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు.దీంతో గ్రామపంచాయతీ పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. కనీసం వారంలో ఒకసారి కూడా గ్రామాలకు రావడంలేదని ప్రజలు అంటున్నారు.



## మల్లాపూర్ మండలంలో జువ్వాడి నర్సింగరావు పర్యటన

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 29 :
మల్లాపూర్ మండలంలో పలు గ్రామాలలో జువ్వాడి నర్సింగ్ రావు పర్యటించారు. పర్యటనలో భాగంగా చిట్టాపూర్ గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించడం జరిగింది వడ్డెర కాలనీలో కమ్యూనిటీ భవనం మంజూరు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. గుండంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు 12 లక్షల రూపాయలు మంజూరైనది అట్టి భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. కోరుట్ల నుండి ఖానాపూర్ బస్సు సాతారం,గుండంపల్లి, మల్లాపూర్ మీదుగా వెళ్లే విధంగా కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడడం జరిగింది. గల్ఫ్ లో చనిపోయిన సాతారం గ్రామ వాసుల కుటుంబానికి 5 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. రేగుంట గ్రామంలో వాగు మార్ట్ సందర్శించి అధికారులతో మాట్లాడారు. వేంపల్లి వెంకట్రావు పేట బైపాస్ రోడ్డుకు మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. తర్వాత గొర్రెపల్లి గ్రామంలో పెద్ద చెరువు అధికారులతో కలిసి సందర్శించారు తదుపరి మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు రైతులతో ప్రజలతో పలుసమస్యలతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతేడుపుల పుష్పలత- నర్సయ్య నల్ల రాజన్న , పుంద్ర శ్రీనివాసరెడ్డి, మరి పెల్లి సత్తమ్మ మల్లయ్య, కోటగిరి ఆనంద్ గౌడ్, నల్ల బాపురెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి, గోపిడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భువనగిరి దీక్ష దివాస్ కు భారీగా బయలుదేరిన తాజ్ పూర్ బిఆర్ఎస్ శ్రేణులు

### అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ- డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)
భువనగిరి పట్టణ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి తాజ్ పూర్ గ్రామం నుంచి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్ పూర్ బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో భువనగిరి దీక్షా దివాస్ శిబిరానికి చేరుకున్నారు ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని తెలిపారు నేడు ఏ గ్రామంలో ఏ వర్గం ప్రజలను అడిగిన మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు నాటి ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## మాణికేశ్వరి నగర్ బస్తీలో ఘనంగా అయ్యప్ప స్వాముల ప్రత్యేక మహా పడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29... మానికేశ్వరీ నగర్ 7.టెంపుల్ కమ్యూనిటీ హాల్ లో అయ్యప్ప స్వాముల సన్నిధానం లో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ కు ముఖ్య అతిథి గా గండికోట విజయ్ కుమార్ పడి ముట్టించడం జరి గింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి,సహాదేవా గురుస్వామి,ఆనంద్ కుమార్ గురు స్వామి, ఎల్లయ్య గురు స్వామి,రవితేజ గురుస్వామి, లక్ష్మణ్ గురుస్వామి, శ్యామ్ గురుస్వామి, వి.రాజు నరసింహ,పండు (శేఖర్),రాజేష్,పరమేష్ స్వామి, శ్రీను, నాగరాజు, సిద్దు, రమేష్, కిరణ్,శివ,రాజు, స్వాములు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ.. భారీగా తరలివచ్చిన భక్త జనం

### వైకుంఠ ద్వారం వద్ద బిర్ల ఆయిలయ్య, ఆలయ ఈవో భాస్కరరావు ప్రత్యేక పూజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ జన్మ నక్షత్రం. స్వాతి సందర్భంగా శుక్రవారం వేకువ జామున గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. భక్తులు జయ జయ నినాదాలు. భక్త సమాజాలు మహిళ కోలాటాలతో సందడిగా మారింది. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యా. ఆలయ ఈవో భాస్కరరావు సమక్షంలో వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కొండ చుట్టూ ప్రదక్షిణ చేశారు. మరి కొంతమంది భక్తులు కొండ పైన ప్రదక్షిణ చేశారు. మరికొందరు మెట్లు ఎక్కి కొండపైకి చేరుకొని దైవదర్శనం చేసుకున్నారు

## ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జగిత్యాల నియోజకవర్గ సీఎం సహాయనిది 2కోట్ల 10 లక్షల 15 వేల రూపాయలు విలువ గల 278 సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ తో గుర్తించ బడిన వైద్యం పది లక్షల రూపాయలు దాకా ఉచితంగా సేవలు పొందవచ్చు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మనకు లక్ష ఖర్చు అయితే 25% మాత్రమే సహాయం లభిస్తుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచిత వైద్యం లభిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో లేని వైద్యం ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్యం లభిస్తుంది. ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి. గ్రామీణ ప్రాంత రైతాంగం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడతాం.ప్రభుత్వం రైతులను ఆదుకోవడం ప్రధాన లక్ష్యంగా భావిస్తుంది. రైతును ఆదుకోవాలని భావనతో సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుంది. సన్నారకలను ప్రోత్సహించదానికి 500 రూపాయల బోనస్. రేషన్ పై నాణ్యతైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. దేశంలో ఏ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేయలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే 2 లక్షల రుణమాఫీ రుణమాఫీ చేస్తుంది అని అన్నారు. 75% శాతం రుణమాఫీ జరిగింది ఇంకో 25% రుణమాఫీ జరగాల్సింది వాస్తవమే రుణమాఫీ కానీ మిగిలి ఉన్న వారికి కూడా రుణమాఫీ అవుతుంది. ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం. నిధుల కొరతతోనే ఆలస్యం అవుతుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంవత్సరానికి 60 వేల కోట్ల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేసింది. మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మహిళలను ఆడబిడ్డల సంక్షేమం ఆలోచించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. 2014 ఎమ్మెల్యేగా శాసనసభలో 2019 ఎమ్మెల్సీగా శాసన మండలిలో పది సంవత్సరాలు



గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం గళం విప్పన గల్ఫ్ కుటుంబాల సమస్యను మాట్లాడ కానీ ఆనాటి ప్రభుత్వం గల్ఫ్ సమస్యలను పట్టించుకోలేదుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతోనే దురదృష్టం నేను గెలుపొంద లేకపోయినా పార్లమెంట్ పోటీ చేసే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి సంక్షేమ బోర్డు అమలు చేయించగలరు. గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సహాయం అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాయికల్ మండల లోని భూపతిపూర్ గ్రామానికి చెందిన ఎండీ మహబూబ. సోమ అపూర్వ గంగరాజాం సోమ హేమలత వారికీ చెందిన చెక్కులను పంపిణి చేశారు.. ఈ కార్యక్రమం లో రాయికల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజి రెడ్డి. తంగేళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్. మధు సాయి, ఇతర హోదాలో ఉన్న నాయకులు, జగిత్యాల నియోజకవర్గ మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం ప్రారంభం

దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ :నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య బీమా తప్పనిసరిగా మారిందని ఊహించని అత్యవసర పరిస్థితుల్లో అది మనల్ని రక్షిస్తుంది ముఖ్య అతిథి ఉదయ్ శంకర్ జ అన్నారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు డిండి రోడ్ లో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రజలకు మరింత చేరువుగా సేవలందించేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు. ఆరోగ్య బీమా ప్రధాన లక్ష్యంతో మధ్యతరగతి కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే రోడ్డున పడకుండా కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ముందు జాగ్రత్తగా వారికి కుటుంబ అవసరాల నిమిత్తం ప్రత్యేక పాలసీలు తీసుకొస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కరోనా సమయంలో హెల్త్ ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడిందని తీసుకున్న వారికి కుటుంబంలో పెద్దదిక్కుగా సేవలు పనిచేయని ఆయన అన్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి దినస్థితిలో ఉన్నప్పటికీ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ చాలా ఉపయోగపడిందని వారు తెలియజేశారు.కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ లు ప్రతి కుటుంబంలో తీసుకునే విధంగా ఏజెంట్లు పనిచేస్తారని వారు తెలిపారు. భారతదేశంలో హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలలో హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ మొదటి స్థానంలో ఉందని వారు తెలి



పారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉదయ్ శంకర్ జా తెలంగాణ, ఆంధ్రప్రదశ్ జెడ్పిఎ, శేఖర్ వెన్నం , మీలా రఘునాథ్, కంభంపాటి నరసింహ, గుండు సురేష్ మహాలక్ష్మయ్య రమేష్ గౌడ్ రంగంజనేయులు రఫీక్ దీపక్రాకేష్ రవిశ్రీను అంజి వెంకటేష్ బాసిత్ రాంబాబు అజ్మీర్ ఖాదీర్ బాబా అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు

### -దీక్షా దివస్ లో పాల్గొన్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 29 ==



దీక్షా దివస్ సందర్భంగా రాజేందర్ నగర్ నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్ర మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని2001 ఏప్రిల్ 27న కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపించి తుదిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అడుగు వేశారని 2004-2009 మధ్య కాంగ్రెస్ చాలా సార్లు తెలంగాణ ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసింది 2009, నవంబరు 29న కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ దీక్షకు దిగి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని సబితా ఇంద్రారెడ్డి కొని ఆడారు గడిచిన 10 సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాలను అభివృద్ధి పరచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ పరిపాలన పైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి దీక్షా దివస్ ఇంచార్జ్ మాజీ హోం మంత్రి మహమూద్ అలీ రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల యువకిశోరం కార్తీక్ రెడ్డి కౌశిక్ రెడ్డి మరియు ఉద్యమ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## అన్యక్రాంతమైతున్న ప్రభుత్వ భూమిపై అధికారుల సర్వే

పీ. ఏ.పల్లి నవంబర్ 29 వార్త మిర్రర్ :
అన్యక్రాంతమవుతున్నటువంటి ప్రభుత్వ భూమిపై కొందరు కన్నేసి కబ్జా చేస్తున్నారని ఆరోపణతో సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు పూర్తి వివరలోకి వెళితే నల్గొండ జిల్లా పెద్దఅడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో వడ్డెర బజార్ కు ఆనుకొని ఉన్నటువంటి 101 సర్వే నెంబరు గల ఎకరం 26 గుంటల బంచరాయి ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు కన్నేసి భూమిని కాజేయాలని చూస్తున్నారని ఈ నెల 11వ తారీకు రోజున నల్గొండ కలెక్టర్ కి ఫిర్యాదు అందగా ఇట్టి విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులని విచారణ నిర్వహించి తదుపరి వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు వెంటనే మండల తహసీల్దార్ సర్వేయర్ గ్రామంలో సర్వే పక్క ఉన్నటువంటి రైతులకు నోటీసులు అందించి శుక్రవారం రోజున సర్వేయర్ శైలజ సర్వే నిర్వహించారు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని ఆరోపణపై ఈరోజు చేసిన సర్వేలో వాస్తవం ఉందని పూర్తి నివేదికను ఎమ్మార్వో కి అందిస్తామని ఆమె తెలిపారు ఇట్టి విషయంపై గ్రామస్తులు అధికారులను కోరుతూ కబ్జాకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూమిని కాపాడాలని కొందరు రాజకీయ అండదండలతో భూములను కబ్జా చేస్తూనారని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి వారిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరుకున్నారు అదేవిధంగా ఈరోజు సర్వే నిర్వహించినందుకు కలెక్టర్ కి అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వారికుప్పల శ్రీరాములు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## అమిస్తపూర్ మహబూబ్ నగర్ లో వ్యవసాయ ప్రదర్శన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 29
తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టత్మకంగా 28,29 మరియు 30 తేదీలలో రైతుల పండగను మన పండుగ తెలంగాణ పండుగగా వ్యవసాయ ప్రదర్శనల ద్వారా అమిస్తాపూర్ మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతుంది.రేపు 30వ తేది చౌటుప్పల్ నుండి ఉదయం 6గంటలకి బస్టాండ్ దగ్గర నుండి బస్ బయల్దేరుతుంది కావున ఆసక్తి గల రైతులు ఉచితంగా బస్సులో అమిస్తపూర్ మహబూబ్ నగర్ లో జరిగే వ్యవసాయ ప్రదర్శన శాలను సందర్శి%శీ%చవచ్చు అదే విధంగా 30వ తేది మధ్యాహ్నం 3 గంటలకి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతు పండుగ మహసభను అమిస్థాపూర్ మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రస్తావిస్తారు.ఇట్టి కార్యక్రమాన్ని కుంట్లగూడెం రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా ప్రజా ప్రతినిధులు రైతులతో వ్యవసాయానికి సంంధించిన పలు అంశాలపై చర్చిస్తారు.ఈ కార్యక్రమాన్ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి..

### బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు.: కె ఎల్ ఆర్



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 29 ==గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కె ఎల్ ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి... వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.




## ప్రజా పాలన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29... ఓయూ: తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న ఓయూలో నిర్వహించే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు,ప్రజా పాలన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిడాల రవికుమార్, విద్యార్థులు సైదులు, పరశురాం ,శివాజీ, సానియా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో విద్యార్థినిల ప్రతిభ


కొండ మల్లేపల్లి నవంబర్ 29 వార్త మిర్రర్ :

జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో బహుమతి గెలుపొందడం జరిగింది. నల్లగొండలో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. అనంతరం నల్లగొండ జిల్లా డిఆర్ఏపిడి శేఖర్ రెడ్డి విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. చెకుముకి పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు ఇడుకోజు నందిని, 10 తరగతి, గుడ్లనరం శివాణి 9వ తరగతి,, షేక్ సోనీ 8వ తరగతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో గైడ్ టీచర్ కట్టెబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యాయులు భాను, ప్రకాష్ పాల్గొన్నారు. చెకుముకి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం పట్ల విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## ఏబీవీపీ జాతీయ కార్యవర్గంలో దేవరకొండ వాసికి చోటు



దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ :ఈ నెల 22నుండి 24 వరకు జరిగిన ఉత్తరప్రదేశ్ లోని గోరక్ పూర్ జరిగిన ఏబీవీపీ జాతీయ మహాసభలకు దేశ వ్యాప్తంగా ఉన్న ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొని,పలు విద్యారంగా సమస్యల పైన చర్చించారు. ఈ మహాసభల్లో దేవరకొండ మండలం తాటికోల్ గ్రామనీకి చెందిన ఉడుతల రామకృష్ణ ని రెండవ సారి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు ఏబీవీపీ జాతీయ అధ్యక్షులు రాజ్ శరన్ సాహి తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ లో ఎల్ ఎల్ బి పూర్తి చేసిన రామకృష్ణ ప్రస్తుతం కరీంనగర్ కేంద్రంగా కరీంనగర్ విభాగ్ సంఘటన కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన ఏబీవీపీ జాతీయ మరియు రాష్ట్ర కమిటీ కి ధన్యవాదములు తెలిపారు,జాతీయ పునర్నిరమానమే లక్ష్యంగా పని చేస్తున్న ఏబీవీపీ లాంటి గొప్ప సంస్థలో పని చేయడం సంతోషంగా ఉందని విద్యారంగా సమస్యలను పరిష్కారం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. రామకృష్ణ ని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించిన సందర్భంగా గ్రామస్తులు దేవరకొండ విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

### - సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి-సుదర్శన్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పంపిణీ

దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలో దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి-సుదర్శన్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి స్వగృహంలో పట్టణానికి చెందిన పద్మ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఇలాంటి నిరుపేదలను ఆదుకోవడం బాధ్యతగా భావిస్తున్నామని వారన్నారు. వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని సందర్భం ఏదైనా నిరుపేదలకు అవసరమైన వస్తువులను వారి అవసరాల నిమిత్తం వారి కుటుంబానికి చేయూతగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర లో సేవలందించడం గొప్ప విషయం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుచార్టెడ్ ప్రెసిడెంట్ పున్నా శైలజ, గ్యాట్ ఎంజెఫ్ గాజుల రాజేష్, మాజీ సహస్ర ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి,ఫ్రస్ట్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్::దేవరకొండ పట్టణంలో స్థానిక తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపంలో శుక్రవారం నాడు దేవరకొండ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి కృష్ణ ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా ఫోటోగ్రాఫర్ ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఫోటోగ్రాఫర్స్ ఐక్యతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎటువంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికను నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన వారిని సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సభ్యులను దేవరకొండ అసోసియేషన్ వారు శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో కోశాధికారి మేదరి భాస్కర్ దేవరకొండ మండల అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి పులిజాల భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కార్యదర్శి సమడం జయరాములు నల్లగొండ జిల్లా మాజీ కోశాధికారి నీల సంజీవ్ కుమార్ మాజీ అధ్యక్షులు మస్న మణిదీప్ సందీప్ దేవరకొండ మండల ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

### శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి, శ్రీ సత్యానంద ఆశ్రమ స్వామీజీ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29 జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల%శీ%లో ఘనంగా హిందూ చైతన్య అఖండ దీప మహాపాదయాత్ర. ప్రపంచంలోనే అత్యుత్తమమైన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని శ్రీ సత్యానంద ఆశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి అన్నారు. శుక్రవారం బీర్పూర్ శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వెలిగించిన అఖండ జ్యోతితో మండలంలోని వివిధ గ్రామాలలో లక్ష్మీనర సింహస్వామి ఉత్సవ మూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్రను నిర్వహించారు. బీర్పూర్, నరసింహులపల్లి, తుంగూర్, కొలువాయి, తాళ్ల ధర్మారం గ్రామాల గుండా ఈ యాత్ర కమ్మనూరు చేరుకుంది. ఈ పాదయాత్ర వెంట మహిళలు, భక్తులు భజనలతో, భక్తి పాటలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజలు మంగళహారతులు ఇస్తూ, స్వామి వారిపై పూలవర్షం కురిపిస్తూ భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం కమ్మునూరులో గోదావరి మాతకు చీరే, సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామీజీ మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకునే హైందవ ధర్మం సుభిక్షంగా ఉంటేనే ప్రపంచ శాంతి సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్త గా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరు సోదరులమే అనే భావనను పెంపొందించడం కోసం ఈ మహా పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక సమరసతలో భాగంగా గత నెల రోజుల నుండి బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాలను గ్రామాలలోని దళిత బస్తీల్లో నిర్వహించడం జరిగిందన్నారు. కుల, వర్గ, భేదాలు మరిచి మనమంతా హిందువులం అనే భావనను చాటి చెప్పడం కోసం ఇలాంటి చైతన్య యాత్రలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అనేక కుట్రలు జరుగుతున్నాయని, కులం పేరుతో ప్రాంతం పేరుతో, వర్గం పేరుతో, వర్ణం పేరుతో హిందూ సమాజాన్ని చీల్చి తమ పబ్బం గడుపుకునేందుకు దేశంలో ఎన్నో శక్తులు పనిచేస్తున్నాయని, అలాంటి వారి పన్నాగాలను తిప్పి కొట్టి ఈ సమాజాన్ని సంఘటితంగా ఉంచే బాధ్యత హిందూ సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్ర సహ కార్యదర్శి పుల్లూరి రామారావు, కనికరం లచ్చన్న, సంపూర్ణ చారి, భూమారెడ్డీ, బీర్పూర్ దేవాలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్య, వొద్దిపర్తి మధు కుమార్ ఆచార్య, వొద్దిపర్తి సంతోష్ ఆచార్య, సర్థ రవితేజ, గడ్డమీది రామచంద్రం,గర్షకుర్తి రమేష్, బందెల రాజేశం, తాటి నారాయణ, కడారి లక్ష్మీనారాయణ, బోధనపు రాములు, మెందు గంగాధర్, బోరుకాని సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అహల్యా బాయి హెూల్కర్

### సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29 భారతదేశంలోనే శక్తివంతమైన మహిళా మణి, రాణి అహల్య దేవి అని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. అహల్యా భాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణం లోని వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ1767 నుండి 1795 వరకు ఇండోర్ రాజ్యాన్ని పరిపాలించిన అహల్య బాయి హెూల్కర్ గొప్ప పరిపాలనా దక్షురాలే కాకుండా చత్రపతి శివాజీ మహారాజ్, శంకరాచార్య లో ఉన్న విశాల దృష్టి, ఆర్య చాణక్యుని పాలనా, దౌత్య నీతులను పునికిపుచ్చుకొని రాజ్యపాలన సాగించింద న్నారు.12 ఏళ్ల వయస్సులోనే పెళ్లి ఐన అహల్యబాయి అనతికాలం లోనే భర్తను, మామను, కూతురుని కోల్పోయి విషాదంలో ఉన్నప్పటికీ 33 సంవత్సరాల పాటు రాజ్యపాలన సాగించిన ధీరవనిత అహల్య భాయ్ హెూల్కర్ అని అన్నారు. కేవలం రాజ్య విస్తరణకు, శాంతి భద్రతలను కాపాడడానికే పరిమితం కాకుండా సమాజం సుభిక్షంగా ఉండడానికి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించడానికి ఆమె ఎనలేని కృషి చేసిందన్నారు. మహిళలను ఉపాధి రంగంలో ప్రోత్సహిస్తూ మహిళా సాధికారతకు కృషి చేయడమే కాకుండా మహిళలను సైన్యంలో కూడా చేరడానికి ప్రోత్సహించిందన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు బదరీనాథ్, కేదారినాథ్, యమునోత్రి, గంగోత్రి లలో అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా యాత్రికులకు వసతి గృహాలను నిర్మాణం చేసిందన్నారు. విదేశీ దురాక్రమణదారుల చే ధ్వంసమైన కాశీ విశ్వనాథ మందిర్, సోమనాథ దేవాలయం, శ్రీశైల మల్లికార్జున దేవాలయా లను పునరుద్ధరించిందన్నారు. భారతదేశ చరిత్రకు వన్నెతెచ్చిన అహల్యాబాయ్ హెూల్కర్ జీవిత చరిత్ర ను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరస్తా వేదిక విభాగ్ కార్యదర్శి రామారావు, భూమారెడ్డి, సూర్యనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మల్కంబ్ క్రీడ లో జాతీయ స్థాయి పోటికి ఎంపికైన త్రినిటి విద్యార్థులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది నవంబర్ 2968వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారు నిర్వహించిన మల్కంబ్ క్రీడ యొక్క రాష్ట్రానికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు జాతీయస్థాయి మల్కంబ్ కొరకు ప్రతిభావంతులను గుర్తించడానికి కల్వకుర్తి మండలం రఘుపతి పేట నందు ఎన్నికల ప్రక్రియలో అండర్ 14, 17,19, బాలురు బాలికలకు అదే విధంగా అండర్ 14, 17, 19 బాలుర బాలికల టీం ఛాంపియన్షిప్ స్పర్ధలు నిర్వహించడం జరిగింది. వీటిలో త్రినిటీ బాలబాలికలు కనబరిచిన ప్రతిభ అండర్ 14 బాలికలు టీం ఛాంపియన్ షిప్ రెండవ స్థానం అండర్ 17 బాలికల విభాగం టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం అండర్ 19 టీం ఛాంపియన్షిప్ మొదటి స్థానం అదేవిధంగా అండర్ 14 బాలుర టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం అండర్ 17 బాలుర టీం ఛాంపియన్షిప్ మూడవ స్థానంతో పాటు వ్యక్తిగత స్పర్తల నందు అండర్ 14 బాలికల విభాగంలో కె అక్షిత మూడవ స్థానం బ్రౌన్జ,అండర్ 17 బాలికల విభాగంలో ఎన్ లోహిత మూడవ స్థానం బ్రౌన్జ, 19 బాలికల విభాగంలో ఎం సహస్ర మొదటి స్థానం బ్రౌన్జ, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్ శ్రీహర్ష మూడవ స్థానం బ్రౌన్జ్ మెడల్స్ గ్రహించిన విద్యార్థినీ విద్యార్థులను త్రినిటి పాఠశాల యందు మండల విద్యాధికారి గురువారావు మెడల్స్ ఛాంపియన్షిప్ బహుకరిస్తూ విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను ఉద్దేశించి చదువుతోపాటు వ్యాయామం, పౌష్టికాహారం తప్పనిసరి అని ఈ రోజులలో చాలా పాఠశాలలు విద్య మీదనే ఏకాగ్రత చేస్తూ మెదడు ఇచ్చిన ఆజ్ఞలను శరీర భాగాలు అనుకరించలేని పరిస్థితులు విద్యార్థినీ విద్యార్థులకు వచ్చిందని కానీ త్రినిటీ విద్యాసంస్థ చదువుతోపాటు క్రీడలు ముఖ్యంగా అతి కష్టమైన మల్కంబ్ నేర్పడం అభినందనయమైనదని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందిస్తున్నానని, సంఘం మునుముందు అన్ని క్రీడలలో జాతీయ స్థాయిలో త్రినిటీ విద్యార్థులు నిలబడాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పి. ఈ టి సంఘ కార్యదర్శి కృష్ణమూర్తి,ఎస్ జి ఎఫ్ మండల అధ్యక్షులు బిక్కు నాయక్,త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల,కోచ్ గోపాల్, మహేష్, కిరణ్, సుమతి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది..






## స్నేక్ క్యాచర్ రొక్కం కిరణ్ కుమార్ ని సత్కరించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.

విశాఖపట్నం వార్త మిర్రర్ గత నెల 08-10-2024న 1 టౌన్ , ఓల్డ్ పోస్టాఫీసు నుండి ఒక మహిళ 112కి డయల్ చేసి , 08 అడుగుల ఎత్తులో ఉన్న ఒక నాగుపాము తన ఇంట్లోకి ప్రవేశించినదని భయాందోళనకు గురై పోలీసుల సహాయాన్ని అభ్యర్థించింది. వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఎస్ఐ లక్ష్మణ్ రావు పాము పట్టే వ్యక్తి రొక్కం కిరణ్ కుమార్‌ను సంప్రదించగా ,స్నేక్ క్యాచర్ రొక్కం కిరణ్ కుమార్ ఆమె ఇంటికి వెళ్లి ఆ కోబ్రాను పట్టుకున్నారు. ఈ రోజు రొక్కం కిరణ్ కుమార్ ని పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నకు పోలీసు అధికారుల సమక్షంలో అభినందించి, శాలువా కప్పి సత్కరించడం జరిగినది.



## మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

### -మాల సంఘం నాయకు మాసు సంతోష్

మందమర్రి నవంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో డిసెంబరు 1న నిర్వహించనున్న మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని జాతీయ మాల సంఘం నాయకులు మాసు సంతోష్ కుమార్ కోరారు. మండలంలోని పొన్నారం గ్రామంలో శుక్రవారం జాతీయ మాల సంఘం ఆద్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర జెఎసి ఇచ్చిన పలుపులో బాగంగా జిల్లాలోని మాల సోదరులందరు ఏకమై సింహగర్జన సభకు హాజరై మాలల సత్తా చాటాలని కోరారు.30 లక్షల జనాభా ఉన్న మాలల కులాన్ని తక్కువ చేసి చూపిస్తు రాజకీయ పబ్బంగడుపుకుంటున్న బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంకే శ్రీనివాస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ జోనల్ మీటింగ్



విశాఖపట్నం వార్త మిర్రర్ జీవీఎంసీ 95 వ వార్డు దాట్ల మెన్షన్స్ కళ్యాణ మండపంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ శ్రీమతి హైమావతి ఆధ్వర్యంలో జోనల్ అధికారులు జీవీఎంసీ సచివాలయం టౌన్ ప్లానింగ్ అధికారులు విఆర్వోలు మరియు శానిటరీ డిపార్ట్మెంట్ అధికారాలతో సమీక్ష కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితో పాటు జీవీఎంసీ 97వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి వసంత శంకర్రావు,94వ వార్డు కార్పొరేటర్ బల్లా శ్రీనివాసరావు,93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా,95వ వార్డు అధ్యక్షులు దాట్ల మధు కంచిపాటి మధు,97వ అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్,94వ అధ్యక్షులు పిన్నింటి పార్వతి, అయితే సింహాచలం నాయుడు, జగన్మోహన్, గొర్ల అప్పారావు, ఆర్ఎస్ నాయుడు మరియు జీవీఎంసీ పరిధిలో ఉన్న ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## విద్యార్థులు సృజనాత్మకంగా ఎదగాలి. మండలి చీఫ్ మహేందర్ రెడ్డి

వార్త మిర్రర్ శంషాబాద్విద్యార్థులు సృజనాత్మకంగా ఎదగాలి. మండలి చీఫ్ మహేందర్ రెడ్డి. అన్నారు శుక్రవారం.శంషాబాద్ ఓయాసిస్ పాఠశాలలో 52వ జిల్లా స్థాయి పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన, 12వ ఇన్స్పైయిర్ ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక విలీకి తీర్చేందుకు ఇలాంటి ఉపయోగపడతావని విద్యార్థుల్లో నా జ్ఞాపక శక్తితో పాటు అన్ని విధాలుగా ఇలాంటి ఉపయోగపడతాయని అనివిద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన మహేందర్ రెడ్డి.వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో సృజనాత్మక శక్తిని, స్ఫూర్తిని పెంపొందిస్తుంది.ప్రయోగ పద్ధతిని విద్యార్థులుఅలవర్చుకొని మేధావులుగా ఎదగాలి : మహేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఏవీఎన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డీఈవో సుశీందర్రావు, ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు తదితరులు పాల్గొన్నారు